క్లుప్తంగా

కాలేజీకి విరాళం



చెక్కు అందజేస్తున్న అధ్యాపకురాలు విష్ణుప్రియ

మదనపల్లె సిటీ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీకి కాలేజీ అధ్యాపకురాలు విష్ణుప్రియ రూ.50 వేలు విరాళంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణికు శుక్రవారం అందజేశారు. తన తండ్రి బీటీ కాలేజీ రిటైర్డు కరస్పాండెంట్ కోదండపాణి పేరు మీద కాలేజీలో ఫైనల్ ఇయర్ డిగ్రీలో అధిక మార్కులు సాధించిన వారికి ప్రతి ఏడాది బహుమతులు అందజేయాలని ఆమె కోరారు. ఈ డబ్బును ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బోర్లు, మోటార్లు ఏర్పాటు



కొత్తమోటారు ఏర్పాటుకు పూజ చేస్తున్న దృశ్యం

పీలేరు : పీలేరు పట్టణానికి తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రూ. 7 లక్షలతో బోర్లు, మోటార్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జీనత్‌షఫీ తెలిపారు. గురువారం స్థానిక కొత్తచెరువు సమీపంలో పూజలు నిర్వహించి బోర్లుకు మోటార్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా సత్వర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రసాద్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



చెంబకూరులో శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగిస్తున్న భక్తులు

రామసముద్రం : అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలు గ్రామగ్రామాన ఇంటింటా పంచేందుకు శ్రీకారం చుట్టారు. గురువారం రాత్రి భారతదేశంలోని రామజన్మ భూమి అయోధ్యలో నిర్మించిన రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలు, చిత్రపటాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఇంటింటికీ రామ భక్తులు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రాముల వారి చిత్రపటాన్ని ఊరేగిస్తూ కోలాట భజనలతో స్వామి వారిని పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

నేడు అంగన్‌వాడీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

మదనపల్లె : మదనపల్లె డివిజన్ పరిధిలోని మదనపల్లె, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకుని కాల్ లెటర్స్ పొందిన అభ్యర్థులు శుక్రవారం ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాలని సీడీపీఓ సుజాత తెలిపారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లు తీసుకుని హాజరు కావాలని ఆమె తెలిపారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు పరిశీలన



కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మెడికల్ అధికారి రవికుమార్

పీలేరు రూరల్ : కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపులో ఆశల పాత్ర కీలకమైందని జిల్లా పారా మెడికల్ అధికారి రవికుమార్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రేగళ్లు పీహెచ్‌సీలోని బాలంవారిపల్లె పంచాయతీ నాలేవాండ్లపల్లె లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఆర్.చిన్నప్ప, ఆరోగ్య కార్యకర్త గంగులమ్మ, ఆశలు మల్లీశ్వరి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి

కలకడ : మాత–శిశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశా డే సమావేశంలో పాల్గొన్న ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బందితో ఆయన మాట్లాడారు. గర్భిణి నుంచి బాలింత, శిశు సంరక్షణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జవహర్‌బాబు, ఎంపీహెచ్‌ఈఓ జయరామయ్య, సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, రెడ్డెమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



ములకలచెరువు : నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



కలికిరి : నూతన పింఛను మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

ములకలచెరువు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం ములకలచెరువులో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. మాటకు కట్టుబడే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని గతంలో గూగుల్ యాప్‌లో వెతికేవారని, ప్రస్తుతం చరిత్రలో లేని విధంగా జరిగిన అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరికీ పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి గుర్తుకు వస్తారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి విడతల వారీగా పెన్షన్ సొమ్మును పెంచిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. అవ్వా తాతలు, వితంతు, ఒంటరి మహిళలు, చేతి వృత్తిదారుల పింఛన్‌ను నూతన సంవత్సరం కానుకగా రూ.3 వేలకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, కన్వీనర్ మాధవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గౌరీశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రవీంద్రారెడ్డి, సర్పంచ్‌లు రహ్మత్‌బీ, విష్ణువర్ధన్, జయచంద్ర, రాంబాబు, రెడ్డెప్ప, ఎంపీటీసీ మహేశ్వరి, వెంకట్రామిరెడ్డి, మల్లికార్జున, రేష్మా, ఆయిషా, నాయకులు వై.రవిశేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, ఉమా మహేశ్వర్, జనార్దన్‌రెడ్డి, సురేంద్రగౌడ్, చాంద్ బాషా, విశ్వనాథ్, చక్రపాణినాయుడు, సుదర్శన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆర్థిక భరోసా

పెద్దమండ్యం : సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక ధైర్యాన్నిచ్చిన నాయకుడిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పేరు దక్కిందని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అధ్యక్షతన గురువారం పింఛన్లు పెంపు నగదు, కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ప్రజలు, పింఛనుదారులు రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సీఎం బాబు జీవితమే పొత్తుల బతుకని ఎద్దేవా చేశారు. తండ్రి, కొడుకులకు ధైర్యం ఉంటే పుంగనూరులో పోటీకి రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, కలిచెర్ల సింగిల్ విండో చైర్మన్ కడప సుధాహరరెడ్డి, జడ్పీటీసీ పీరమ్మ, వైస్ ఎంపీపీలు టి.జయచంద్రారెడ్డి, జి శారదమ్మ, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, మండల కన్వీనర్ చాంద్‌బాషా, జేఎస్‌పీ కన్వీనర్ కన్నపు రెడ్డెప్పరెడ్డి, పార్టీ ఎగ్జిక్యూటివ్ కోసూరి రామక్రిష్ణ, సర్పంచ్‌లు సోదనపల్లె బాషా, మొలక బయ్యారెడ్డి, జింకా విశ్వనాథ, టి జయమ్మ, భారతి, పద్మావతమ్మ, సుధాకరనాయుడు, పీరాన్‌బి, ఎంపీటీసీలు మంచూరి జయరాం, గీత, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కలికిరి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలో నూతనంగా మంజూరైన పింఛను లబ్ధిదారులకు పింఛను మంజూరు పత్రాలు, నగదు, నూతన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొత్త పింఛను మంజూరు కావాలంటే ఎవరైనా పింఛనుదారు మరణిస్తేనే మరొకరికి పింఛను ఇచ్చేవారని, అందులోనూ జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి ఉండేదన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, ఎంపీడీఓ గంగయ్య, తహశీల్దారు భాగ్యలత, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, గంగయ్య, నాగవేణి, ఎంపీటీసీ సభ్యులు అల్లాబక్షు, భోగేష్, మండల కో–ఆప్షన్ సభ్యుడు రిజ్వాన్, నాయకులు ఎస్టీడి హరి, రియాజ్ అహ్మద్, జుబేర్ అహ్మద్, బాబురెడ్డి, ఇస్తియాక్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే ఎక్కడా లేని విధంగా..

కలకడ : దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్‌దారులకు రూ.3 వేలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో నూతనంగా పింఛన్ మంజూరైన 83 మందికి రూ.3000 చొప్పున అందజేశారు. ఎంపీపీ శ్రీదేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి రవిచంద్రబాబు, కలికిరి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ, మండల కోఆప్షన్ సభ్యులు ఇనాయతుల్లా, ప్రత్యేక ఆహ్వానితులు జివి కిషోర్, ఎంపీటీసీ సభ్యులు ముబారక్, క్రిష్టారెడ్డి, డాక్టర్ పురుషోత్తంనాయుడు, మండల ఆర్బీకే చైర్మన్ హరినాథరెడ్డి, ఆదిత్య, రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి షావత్ అలీఖాన్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, గోవర్దన్, అంజన్‌కుమార్, రవికుమార్, తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

గుర్రంకొండ : గుర్రంకొండలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సద్దీన్ ముక్తియార్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని అన్నారు. కావున అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

వాల్మీకిపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని సూచించారు.

పెద్దతిప్పసముద్రం : మండల కేంద్రంలో శుక్రవారం వైఎస్సార్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగునని ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి తెలిపారు. కొత్తగా పెన్షన్లు మంజూరుతోపాటు పెన్షన్ సొమ్మును రూ.3 వేలకు పెంచడంతో బహిరంగ సభలో ఎమ్మెల్యే కొత్త, పాత పెన్షన్‌దారులకు నగదు అందజేస్తారని ఎంపీడీవో వెల్లడించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, అన్ని శాఖల అధికారులు బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె : రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు పెంచిన నేపథ్యంలో పింఛన్ల పండుగ కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శేషగిరిరావు తెలిపారు. 5వ తేదీన శుక్రవారం జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో 6వ తేదీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పింఛన్ల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా హాజరై లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

6న వైద్య శిబిరం

పీలేరు రూరల్ : పీలేరు లయన్స్‌క్లబ్ ప్లాటినమ్ ఆధ్వర్యంలో ఈ నెల 6న కడప రోడ్డు మార్గంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఎం.సూర్యనారాయణరెడ్డి, లయన్స్‌క్లబ్ ప్లాటినమ్ ప్రెసిడెంట్ ఎం.శ్రీహరిరెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన డాక్టర్ దుర్గాప్రసాద్ డాక్టర్ల బృందం ఉచితంగా గుండె, నరాల సమస్యలకు సంబంధించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని వారు పేర్కొన్నారు. వైద్యశిబిరానికి వచ్చేవారు ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకుని రావాలని కోరారు.

బహుమతుల పంపిణీ



ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న డీఎం నిరంజన్

మదనపల్లె సిటీ : ఆర్టీసీ ఉద్యోగులు మరింత ఉత్సాహంతో పని చేయాలని ఆర్టీసీ–2 డీఎం ఆర్‌సీ నిరంజన్ తెలిపారు. శుక్రవారం డీఎం కార్యాలయ ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించారు. డిసెంబర్–23 నెలలో టార్గెట్‌లు అధికంగా సాధించిన కండక్టర్ ఎంఆర్ నాయక్, ఎస్.ఓంకుమార్, ఈపీకే అధికంగా సాధించిన బాబాజాన్, వై.వి.రమణ, వేణుగోపాల్‌లకు రూ.500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ గీత, లచ్చారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు నిరుద్యోగులకు అవగాహన సదస్సు

పీలేరు : నిరుద్యోగ యువతీ యువకులకు శనివారం ఉదయం 10 గంటలకు ఉచిత శిక్షణ – ఉద్యోగంపై స్థానిక మండల మహిళా సమాఖ్య (వెలుగు) కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏపీఎం లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. 10వ తరగతి పాసై ఇంటర్, డిగ్రీ ఆపై చదివిన 19 నుంచి 26 సంవత్సరాల లోపు వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లిష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ఉచితంగా శిక్షణ ఇవ్వడంతోపాటు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు జాబ్స్ ట్రైనర్ శోభన్‌బాబు 9052182074 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

అయ్యప్ప ఆలయ చైర్మన్‌పై విచారణ



ఆలయంలో విచారణ చేస్తున్న దేవదాయ శాఖ జిల్లా అధికారి విశ్వనాథ్

మదనపల్లె సిటీ : స్థానిక అయ్యప్పనగర్‌లో వెలసిన బాల అయ్యప్పస్వామి ఆలయంలో గురువారం జిల్లా దేవదాయ శాఖ అధికారి విశ్వనాథ్ విచారణ చేశారు. ఆలయ చైర్మన్ రెడ్డప్పరెడ్డిపై ఇటీవల పలు ఆరోపణలు వచ్చాయి. అన్నదానం, ఆలయ అర్చకుల నియామకం, ఆలయంలో నివాసం తదితర అంశాలపై అయ్యప్పభక్తాదులు, వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడంతో పాటు ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా దేవదాయశాఖ అధికారులు ఆలయంలో చైర్మన్ రెడ్డప్పరెడ్డిని విచారణ చేశారు. భక్తుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఆలయంలో నివాసం ఉండనని, ఆలయ అర్చకులుగా స్థానికులను నియమిస్తామని చైర్మన్ రెడ్డప్పరెడ్డి అంగీకరించారు. భక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు ఏసీ విశ్వనాథ్ తెలిపారు. కార్యక్రమంలో ఈఓ రమణ, వీహెచ్‌పీ నాయకులు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు జర్మనీరాజు, రవికుమార్, అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

మహిళకు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేత



గౌసియాకు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను అందిస్తున్న వెంకటరెడ్డి

బి.కొత్తకోట : మండలంలోని గట్టులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికురాలు జె.గౌసియా ఎమ్మెల్యేను కలిసి తన అనారోగ్య సమస్యలను విన్నవించి ఆక్సిజన్ కోసం పరికరం కావాలని విన్నవించింది. సమస్య పరిష్కరించాలని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు బుద్దల వెంకటరెడ్డికి ఎమ్మెల్యే సూచించారు. దీనిపై స్పందించిన వెంకటరెడ్డి రూ.40 వేల విలువైన ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను కొనుగోలు చేశారు. గురువారం దీన్ని గట్టులో గౌసియాకు అందజేసారు. తన విన్నపంపై తక్షణమే స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి గౌసియా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు ఉమామహేశ్వరీ, మాజీ సర్పంచు ముబీనా, మియాసాబ్, తన్వీర్, ఖాదర్‌బాషా, నరసింహులు, మాలిక్, రామాంజి, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్‌ఐపై కేసు నమోదు చేయాలి



పోలీస్‌స్టేషన్ వద్ద దళిత సంఘాల నాయకులు

పీలేరు : స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చాణక్యపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాల నాయకులు ధరణికుమార్, గట్టప్ప, రాజమ్మ, సుభాష్, పాలకుంట శ్రీనివాసులు కోరారు. వారు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రేగళ్లు పంచాయతీ శెట్టిపల్లెకు చెందిన గ్రామ కంఠం సర్వే నెంబరు 284/6లో 55 సెంట్లు, సర్వే నెంబరు 284/1లో 35 సెంట్లు, 284/ఎలో 35 సెంట్లు భూమిని పూర్వీకుల నుంచి దళిత కుటుంబాలు సాగు చేసుకునేవారని తెలిపారు. అయితే ఈ భూమి ఇతరుల పేర్లతో ఆన్‌లైన్ చేశారని చెప్పారు. తమకు చెందిన పొలంలో కొబ్బరిచెట్లు, గుడి తదితర కట్టడాలు ఉన్నాయని, వీటిని ఆర్‌ఐ దౌర్జన్యంగా తొలగించారని తెలిపారు. ఆర్‌ఐపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

7న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

మదనపల్లె సిటీ : అనంతపురంలో ఈ నెల 7న నిర్వహించే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున రెడ్డిసోదరులు హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు వరదారెడ్డి నారదరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ట్స్ కాలేజీ వద్ద పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమ, పోరాటాలతో రెడ్డి కులస్తుల్లో స్ఫూర్తిని నింపిన ఏకైక నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. విగ్రహావిష్కరణతోపాటు ఆత్మీయ సభ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి, నాయకులు వెంకటశివారెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

తంబళ్లపల్లె : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. గురువారం కోటకొండ, సుగాలితండా గ్రామ పంచాయతీలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగింది. సర్పంచులు అరుణ, తులసి, ఎంపీటీసీ కవితమ్మలు యాత్ర వాహనానికి స్వాగతం పలికి పథకాలపై వివరించారు. గ్యాస్ స్టౌవ్, సామగ్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్, ఎంఈవో త్యాగరాజు, ఏఈలు అశోక్, సుజాత, ఏపీవో అంజనప్ప, నాయకులు పద్మనాభరెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్, శంకర్‌నాయక్, రెడ్డెప్ప నాయక్, బీజేపీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

నిమ్మనపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శేషగిరిరావు కోరారు. ప్రజలకు ఆరోగ్య సేవలను ఇంటి వద్దే అందించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. మొదటి విడత విజయవంతమై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాయన్నారు. ప్రజలకు ఆరోగ్య సురక్ష–2 ద్వారా మరో అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. మండలంలో 5వ తేదీ శుక్రవారం నుంచి ఆరోగ్య సురక్ష సభలు సంబంధింత సచివాలయాల వద్ద జరుగుతాయన్నారు. జనవరి 5న రెడ్డివారిపల్లె, 12న అగ్రహారం, 19న రెడ్డివారిపల్లె–2, 23న వెంగంవారిపల్లె, ఫిబ్రవరి 6న కొండయ్యగారిపల్లె, 13న తవళం, 20న నిమ్మనపల్లె–2, మార్చి1న బండ్లపై, 12వ తేదీన ముష్టూరు, 22వ తేదీన రాచవేటివారిపల్లె, 26వ తేదీన సామకోటవారిపల్లె గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష–2 సభలు జరుగుతాయన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

కేవీపల్లె : మండలంలోని తువ్వపల్లెలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ వైద్యులతోపాటు స్పెషలిస్ట్ డాక్టర్లు, కంటి వైద్య నిపుణులు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. వైద్యసేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్టీయూ ఎన్నిక ఏకగ్రీవం

రామసముద్రం : రామసముద్రం మండల ఎస్టీయూ అధ్యక్షునిగా అయూబ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శిగా రమాదేవి, ఆర్థిక కార్యదర్శిగా సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో జరిగిన ఎస్టీయూ కౌన్సిల్ సమావేశంలో వీరిని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటామోహన్, ఉపాధ్యక్షుడు మధుసూదన్, ఎన్నికల అధికారులు భాస్కర్‌రెడ్డి, బి.మోహన్ తెలిపారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా శివశంకర్ రెడ్డి, చెంగల్రాయచారి, మండల మహిళా కన్వీనర్‌గా కుసుమ, సీపీఎస్ కన్వీనర్‌గా కృష్ణమూర్తి, అసోసియేట్ మైనార్టీ కన్వీనర్‌గా సయ్యద్‌బాషా, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీరాములురెడ్డి, కేశవకుమార్, అదనపు ప్రధాన కార్యదర్శులుగా సుబ్బారెడ్డి, సుధాకర్, మండల ఉపాధ్యక్షులుగా తిలక్, కృష్ణయ్య, రాధమ్మ, శేషాద్రి, ఆశాజ్యోతి, జిల్లా కౌన్సిలర్లుగా కడియాల మురళి, శంకర్, అనిల్‌కుమార్, మహీధర్‌రావు, మనోహర, నరసింహులు, ప్రకాష్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వీరితోపాటు మరో 20 మందితో కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం

పెద్దతిప్పసముద్రం : ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నూతన కార్యవర్గవర్గ ఎన్నిక నిర్వహించారు. ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శిగా నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా శివ, మహిళా కన్వీనర్‌గా మీనా, జిల్లా కౌన్సిలర్లుగా అశోక్‌రెడ్డి, లక్ష్మినారాయణ, కేఆర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కేవీపల్లె : ఎస్టీయూ కేవీపల్లె మండల శాఖ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను గురువారం ఎంఈవోలు రెడ్డిబాషా, సుబ్రమణ్యంరెడ్డిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రెడ్డిప్రదీప్, ఎస్టీయూ మండల అధ్యక్షులు సిబ్బాల భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నందకుమార్, నాయకులు ప్రభాకర్, హరికృష్ణ, సులోచన, వేణు, దేవేంద్ర పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న లారీ అసోసియేషన్ నాయకులు

మదనపల్లె : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ బిల్లు.. డ్రైవర్ల మెడపై కత్తిలా వేలాడుతోందని మదనపల్లె లారీ, ఐచర్ డ్రైవర్స్, క్లీనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జింకా వెంకటా చలపతి అన్నారు. గురువారం బసినికొండ వద్దనున్న లారీ అసోసియేషన్ కార్యాలయం వద్ద డ్రైవర్లతో కలిసి అసోసియేషన్ వారు నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ శుక్రవారం మదనపల్లె పట్టణంలో లారీల బంద్‌కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాజా, ఉపాధ్యక్షులు చంద్ర, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఎస్.ఫరీద్, ఎస్.రియాజ్, ఎస్.ఎం.షఫీ, కార్యదర్శి మగ్బూల్, కోశాధికారి అహమ్మద్‌బాషా, సభ్యులు చలపతి, నాని తదితరులు పాల్గొన్నారు.